# పత్రికాప్రకటన

18.08.2018

తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా ప్రాంతాలు, భాషలకు అతీతంగా ప్రజలు కష్టాలలో ఉన్నప్పుడు వారికి చేయూతనివ్వడానికి, తగినరీతిలో ఆపన్నహస్తం అందించడంలో మన ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గారు ఎల్లప్పుడు ముందు వరుసలో ఉంటారన్న విషయం మనందరికీ తెలిసిందే. భీకరమైన వర్షాలు, వరదలతో అనేకమంది కేరళ ప్రజలు కష్టనష్టాలను ఎదుర్కొంటున్నారు. కష్టకాలంలో ఉన్న కేరళ ప్రజలకు మనవంతు సహాయం అందించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఆదేశానుసారం పశుసంవర్ధక, మత్స్య, పాడిపరిశ్రమల అభివృద్ధి మరియు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ ప్రత్యేక శ్రద్ధతో సుమారు 55 లక్షల రూపాయల విలువ కలిగిన 20 టన్నుల పాలపొడిని తక్షణమే కేరళ రాష్ట్రానికి పంపించేందుకు చర్యలు తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, విజయ డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాసరావులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా కేరళ రాష్ట్రంలోని ప్రజలు మరియు చిన్నారుల అవసరాలకు ఈ పాలపొడిని పంపించడం జరుగుతుంది. భారీ వర్షాలు, వరదల వల్ల అనేకమంది చనిపోవడం పట్ల మంత్రి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.